క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులతో కాంగ్రెస్ నాయకులు

మోటకొండూర్: కాంగ్రెస్ మండల కమిటీ సమావేశాన్ని ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా భూమండ్ల అశోక్, గట్టికొప్పుల నవీన్‌కుమార్, పైళ్ల మల్లారెడ్డి, చామకూర రవీందర్‌రెడ్డి, మండల జనరల్ సెక్రటరీగా బొళ్లపల్లి శ్రీనివాస్, గంధమల్ల జహంగీర్, పచ్చిమట్ల మధుగౌడ్, పబ్బతి జయంత్‌రెడ్డి, కార్యదర్శులుగా గంధమల్ల నర్సింహ, బండారు సిద్దులు, వల్లాల నవీన్‌కుమార్, కొప్పుల మల్లారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల మదార్‌గౌడ్, నెమ్మాణి సుబ్రమణ్యం, భాస్కరుణి రఘునాథరాజు, వంగపల్లి మహేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు విడుదల చేయాలి

అడ్డగూడూరు : ధూప దీప నైవేద్య అర్చకుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని ధూప దీప నైవేద్య జిల్లా సహాయ కార్యదర్శి వల్లంభట్ల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు నెలలుగా ధూప దీప నైవేద్య అర్చకులకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామన్నారు. దేవాదాయ శాఖ అధికారులు స్పందించి వెంటనే అర్చకుల వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బూత్‌స్థాయి కమిటీల ఎన్నిక పూర్తిచేయాలి

చౌటుప్పల్ : బూత్ స్థాయి కమిటీల ఎన్నిక పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కార్యదర్శులు పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, నాయకులు రామలింగం, సుధాకర్, రాములు, అంజయ్య, భిక్షపతి, అంజయ్య, బుచ్చయ్య, కృష్ణ, రెహ్మాన్, యాదయ్య, పాపయ్య ఉన్నారు.

శివగౌడ్‌కు నంది పురస్కారం



పురస్కారం అందుకుంటున్న చెరుకు శివ

చౌటుప్పల్ : వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసే నంది పురస్కారానికి పట్టణ కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు చెరుకు శివగౌడ్ ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్‌రావు, హీరో కిరణ్ చేతుల మీదుగా నంది పురస్కారాన్ని అందజేశారు. సందర్భంగా శివ మాట్లాడుతూ పురస్కారం స్ఫూర్తితో మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన డీసీసీ కార్యదర్శి శ్రీనివాస్

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల మాజీ సర్పంచ్, డీసీసీ సెక్రెటరీ చిన్నం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో 150మంది నాయకులు, కార్యకర్తలతో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బల్లూరి మధుసూదన్‌రెడ్డి, నీల ఓంప్రకాష్‌గౌడ్, ఎంపీటీసీ బొక్క కొండల్‌రెడ్డి, సర్పంచ్ చిన్నం పాండు, రమేష్, కృష్ణయ్య, రాఘవేందర్ రెడ్డి, రమేష్, బాల్‌నరసింహ, సిద్ధారెడ్డి, సుబ్బూరు బీరప్ప, మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన సింగిల్‌విండో వైస్ చెన్నగోని అంజయ్యగౌడ్, మాజీ సర్పంచ్ చెన్నగోని విజయలక్ష్మి, ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, చేగూరి వాణిరమేష్, వనం సంతోషరాజు, మాజీ ఉపసర్పంచ్ ఆకుల అశోక్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, చేవెళ్లి కృష్ణ, నాయకులు బాతరాజు నాగయ్య, ఎర్ర విక్రమ్, కోడెం గణపతి, బీమిడి రామాజీ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పొట్టిపాక నర్సమ్మ కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కడమంచి వస్తాద్ పరామర్శించారు. అనంతరం రూ. రూ.3 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సాదుల చిన్ననర్సింహ, వీరయ్య, సైదులు, పొట్టిపాక కిష్టయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

తుర్కపల్లి: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని.. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి, రాంశెట్టిపల్లి, కొండాపూర్, గోపాల్‌పూర్, నాగాయపల్లి, చిన్న లక్ష్మపూర్, మాధాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలిసిన పార్టీ బీఆర్‌ఎస్సే కాబట్టి రైతులకు రైతు బంధు, రుణమాఫీ వంటి పథకాలు తీసుకువచ్చిందన్నారు. కాంగ్రెస్ హయంలో తాగునీటికి అనేక ఇబ్బందులు పడిన రోజులను ప్రజలు గుర్తుకు చేసుకోవాలన్నారు. కొండ పోచమ్మ సాగర్ ద్వారా ప్రతి చెరువుకు నీళ్లు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశామన్నారు. ఈ ఎన్నికల్లో కారుగుర్తు పైన ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహ రెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్, వైస్ ఎంపీపీ పలుగుల నవీన్‌కుమార్, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, కరుణాకర్, సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడి, పోగుల ఆంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, మల్లప్ప, మల్లేశం, అమలబాలకృష్ణ, రహెమత్ షరిప్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకటేశం, శ్రీశైలం, మోతీరాంనాయక్, నాయకులు హరినాయక్, యాకుబ్, తలారి శ్రీనివాస్, సీత రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లి : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న గొంగిడి సునీత

గొంగిడి సునీతను గెలిపించాలని ప్రచారం

రాజాపేట: ఆలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్ రెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు తుంగ బాలు అన్నారు. ఆదివారం మండలంలోని రఘునాథపురం గ్రామంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కారుగుర్తుకు ఓటువేసి గొంగిడి సునీతారెడ్డిని మూడోసారి గెలిపించాలన్నారు. తాయిలాలకు అమ్ముడుపోయి పార్టీ మారినంత మాత్రాన గొంగిడి సునీతను గెలుపును ఆలపేరన్నారు. సమావేశంలో ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, నాయకులు గుర్రం సిద్దిరాములు, వెంకటేశం, స్వామి, నల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు స్వామి, బానుచందర్, మల్లేషం పాల్గొన్నారు.

గుండాల : బీఆర్‌ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని అంబాల, తుర్కలశాపురం, సీతారాంపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఓడపల్లి వెంకన్న, వంగూరి అనిల్, సర్పంచ్ భిక్షమయ్య, మాజీ ఎంపీటీసీ రాములు, నాగరాజు, మత్స్యగిరి, కాశయ్య పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే

- నకిరేకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : తెలంగాణలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని నకిరేకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం రాత్రి వెల్లంకి, బోగారం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ వందకు పైగా స్థానాల్లో గెలుస్తుందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన కేసీఆర్‌కు అన్నివర్గాల ప్రజల దీవెనలు ఉన్నాయన్నారు. గ్యారంటీ లేని కాంగ్రెస్ నాయకులు ఎన్ని గ్యారంటీలు ప్రకటించినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌ను కాంగ్రెస్ నాయకులే ఓడిస్తారన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉన్న తనను రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలు కలిసి వచ్చిన ఓడించలేరన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, అంతటి పద్మారమేష్, ఎంపీటీసీ గోగు పద్మాసత్తయ్య, నాయకులు కడారి స్వామియాదవ్, నంద్యాల భిక్షంరెడ్డి, పోచబోయిన మల్లేశం, బొక్క మాధవరెడ్డి, నీల దయాకర్, బందెల రాములు, సాల్వేరు అశోక్, గ్రామశాఖ అధ్యక్షులు పున్న వెంకటేశం, గుర్రం వెంకటరమణ, ఉపసర్పంచ్‌లు రవ్వ అనసూయ, జెల్ల శ్రీనివాస్, కర్రె రమేష్, బద్దుల ఉమారమేష్, బత్తుల వెంకటేశం, గంజి బాలమణి, పిట్ట మహేందర్‌రెడ్డి, కోడి పాండు, వనం నర్సింహ, వెంకటరమణ, సత్తయ్య, నర్సింహ, పాశం సతీష్‌రెడ్డి, జయలక్ష్మి, సరిత, బి.సరిత, శాంతి,జి. కర్ణాకర్‌రెడ్డి, సంజీవరెడ్డి,వి. కాశీరాం, భాస్కర్, సత్యవర్ధన్‌రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

ఎన్నికలకు సహకరించాలి

చౌటుప్పల్ : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకునేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐలు ధనుంజయ, యాదగిరి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పలు సమస్యాత్మక గ్రామాల్లో సీఐఎస్ఎఫ్, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల ప్రజలతో సమావేశాలు నిర్వహించి ఎన్నికల నిబంధనలు వివరించారు.

భువనగిరిలో జరిగిన అభివృద్ధి శూన్యం



భువనగిరి : దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : బీఆర్‌ఎస్ హయాంలో భువనగిరిలో జరిగిన అభివృద్ధి శూన్యమని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. అదివారం పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తారకరామానగర్‌కు చెందిన వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, పడమటి జగన్మోహన్ రెడ్డి, పట్టణ కమిటి అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు, మాయదశరథ, బలరాం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఖిలాపై కాషాయ జెండా ఎగురవేస్తాం

వలిగొండ : వచ్చే అసంబ్లీ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీఎస్ రెడ్డి, చందా మహేందర్, లింగ స్వామి, సత్తయ్య, సుధాకర్, అనిల్, కిష్టయ్య, రాములు పాల్గొన్నారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా

భూదాన్‌పోచంపల్లి : భువనగిరిలో ఐటీ పరిశ్రమ స్థాపించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన పలువురు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో రాంరెడ్డి,లక్ష్మారెడ్డి, మన్నె లక్ష్మారెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కాసుల శశిధర్, సురేశ్, ప్రకాశ్, బుచ్చిరెడ్డి, కాసుల శ్యామ్, బుచ్చిరెడ్డి, శ్యామ్‌సుందర్, సాయికిరణ్‌రెడ్డి, మల్లారెడ్డి, లింగారెడ్డి, రవి, గోపాల్ ఉన్నారు.

భువనగిరి రూరల్ : మండలంలోని చీమలకొండూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నాగరాజు, వెంకటేష్, మోహన్, వెంకటేష్, రావుల రవి, శ్రీధర్, అశోక్, శంకర్, రామకృష్ణ ఉన్నారు.

ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా

భూదాన్‌పోచంపల్లి : వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని భువనగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కనుముకుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మట్టిపల్లి ఐలయ్య, పోచంపల్లికి చెందిన అడ్వకేట్ రాపోలు వేణు, కాంగ్రెస్ నాయకులు మైల అయిలయ్యతో పాటు 1992–92 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్‌వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, తడక రమేశ్, సర్పంచ్ కోట అంజిరెడ్డి, సీత వెంకటేశం, మల్లేశ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణంలోని 34వ వార్డు కౌన్సిలర్ గంగా దుర్గభవానీ ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేశారు. అదేవిధంగా పట్టణంలోని 10, 29వ వార్డులకు చెందిన బింగి నరేష్, జువ్వగాని శ్రీధర్ బీఆర్‌ఎస్‌లో చేరారు.



భూదాన్‌పోచంపల్లి : పార్టీలో చేరినవారితో బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

కార్యక్రమంలో పట్టణ కమిటి అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్‌రెడ్డి , శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లి గ్రామ సర్పంచ్ మీసాల శేఖర్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, అదే విధంగా మండలంలోని పులిగిళ్లలో సర్పంచ్ జక్క వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, స్వామి, కృష్ణయ్య, ఆంజనేయులు, మహేశ్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి, ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ఆదివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. చేరిన వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు మస్తాన్‌బాబు, బోయిని లింగస్వామి, సుంకరి సత్యనారాయణ, మహంకాళి పృథ్వీ, రాంప్రసాద్, అనిల్, బల్వంత్, సాయి, వెంకటేష్, కృష్ణ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

కేసీఆర్‌ది ప్రజారంజక పాలన

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట : తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రజారంజక పాలన అందిస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమైందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మాటూరి బాలయ్య, జిల్లా కార్యదర్శి కల్వకొలను సతీష్‌రాజ్, సైదాపురం వార్డు సభ్యురాలు సుగుణ, బొమ్మలరామారం మండలం బోయినిపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు వరిగంటి రమేష్, వడ్యి లాల్‌నాయక్, భాన్సి నాయక్, రమావత్ గోవింద్ నాయక్, మేడిపల్లికి చెందిన నాగిల్ల కిష్టయ్య, బండారి ప్రశాంత్, అంగడి రమేష్, కొమ్మాయిపల్లికి చెందిన బూడిద కృష్ణ, కొండబోయిన పరుషరాములుతో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్, నాయకులు పులెపాక అశోక్, బీర్ల మహేష్, ఆవుల సాయి, గడ్డం చంద్రం, భిక్షాల ఎల్లస్వామి, గుండ్లపల్లి వంశీకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు వడ్య దాసునాయక్, భిక్షపతి, రమావత్ సురేష్, మల్లేష్, గోవింద్, నరేష్ తదితరులున్నారు.

కాంగ్రెస్ అబద్ధాల కోరు పార్టీ

ఆత్మకూరు(ఎం) : కాంగ్రెస్ అబద్దాల కోరు పార్టీ అని, అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి సుమారు 1500మంది కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ చైర్మన్ గడ్డమీది రవీందర్‌రెడ్డి, బీసు చందర్‌గౌడ్, కర్రె వెంకటయ్య, యాస ఇంద్రారెడ్డి, ఉప్పలయ్యయాదవ్, నిమ్మరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంబోజు భాను, ఎంపీటీసీ యాస కవిత, బీసు ధనలక్ష్మి, భిక్షపతి, లగ్గాని రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు గుణపాఠం చెప్పాలి



ఎన్నికల ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న చలమల్ల కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : అభివృద్ధిని విస్మరించిన బీఆర్‌ఎస్‌కు, స్వార్థ రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పాలని బీజేపీ నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పంతంగి, గుండ్లబావి, ఆరెగూడెం, కాట్రేవు, లింగోజిగూడెం, ఎస్.లింగోటం గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటానన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మండల, పట్టణ అధ్యక్షులు రిక్కల సుధాకర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, సర్పంచ్ బాతరాజు సత్యం, ఎంపీటీసీ మునగాల రాజేశ్వరితిరుపతిరెడ్డి, నాయకులు దాసోజు భిక్షమాచారి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, పాలకూర్ల జంగయ్య, బత్తుల జంగయ్య, ఊడుగు యాదయ్య, చినుకని మల్లేషం, కైరంకొండ అశోక్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వనం ధనుంజయ, రాధారపు సత్తయ్య, ఎం.రాజశేఖర్‌రెడ్డి, పిల్ల బుచ్చయ్య, ఊదరి రంగయ్య, అయిలయ్య, నూనె సహదేవ్, దిండు భాస్కర్, గణేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంతో పాటు మండలంలోని జనగాం, డాకుతండా, కడపగండితండా, రాచకొండ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బీజేపీ నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో ఆదివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల నాయకులు ఉన్నారు.

అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి



ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మోటకొండూర్: అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్ గెలిపించాలి బీఆర్‌ఎస్ యువజన నాయకులు చామల ఉదయ్‌చందర్ రెడ్డి, అక్షయ్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరులో గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి 50వేల మెజార్టీతో గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంత్రి రాజు, కొమురయ్య, కానుగంటి సోములు, వడ్లకొండ సాయి, శ్రీకాంత్, గంధమల్ల శ్రీనివాస్, మల్లేష్, గడ్డం ఉమారెడ్డి ఉన్నారు.

ప్రజా సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం



కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్

అడ్డగూడూరు : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జానకీపురం గ్రామానికి చెందిన చింత బ్రదర్స్ సర్పంచ్ కొప్పుల మోన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో చింత నరష్, యాదగిరి, గణేష్, శంకర్, సోమనర్సయ్య , దశరథ, ప్రసాద్, తిరుమలేష్, మహేష్ , బాబు, వెంకటయ్య, వీరయ్య, సురేష్ చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, జనార్దన్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం

మోత్కూరు : గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డు పరిధిలో ప్రచారం చేశారు. 1వ వార్డు పరిధిలోని పాత బస్టాండ్, గణేష్ నగర్‌లలో వార్డు కౌన్సిలర్ పురుగుల వెంకన్న ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు జంగ శ్రీను, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరి, నాయకులు అవిశెట్టి స్వామి, జంగ సతీష్, పురుగుల రమేష్, జంగ నర్సయ్య, పిట్టల బాలయ్య, సైదులు, రామలింగం, యాదగిరి, లింగయ్య, నిమ్మల భిక్షం , రాములు, అన్నందాసు విద్యాసాగర్, సురిగల్ల దశరథ, పురుగుల మల్లయ్య, ఇక్కిరి నాగరాజు, జిల్లా రవి, నిలిగొండ కృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

వలిగొండ : ప్రజలు ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని టకులసోమారం, ఎదుల్లగూడెం, ప్రొద్దటూరు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం బీబీనగర్ మండలానికి చెందిన ఎంపీటీసీ రజిత అమరెందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాయపాడ్ సర్పంచ్ పద్మా శ్రీశైలం, గొల్లగూడెం సర్పంచ్ గుండెబోయిన రమేష్ యాదవ్, మాదారం పీఏసీఎస్ డైరెక్టర్ మధు నాయక్ తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా భువనగిరి పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాబా ఆధ్వర్యంలో పహాడీనగర్ మాజీ కౌన్సిలర్ లాయక్ అహ్మద్, అహ్మద్ బాబు, తుమ్మేటి పాండలు కాంగ్రెస్‌లో చేరారు. వలిగొండ మండలంలోని గొల్లెపెల్లి చెందిన మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి సంజీవరెడ్డి, లింగరాజుపెల్లికి చెందిన బొడిగ నర్సింహ, అక్కంపెల్లికి చెందిన డేసిరెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, బొల్ల శ్రీనివాస్, చేగురి భిక్షపతి, చేగూరి మల్లేషం, వెంకట్ రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్,కంకల కిష్టయ్య, బతిని సహదేవ, మండది ఎల్లా రెడ్డి, నర్సిరెడ్డి, గరిసే రవి, కాసుల వెంకన్న, కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణ కాంగ్రెస్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కసిరెడ్డి నారాయణ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, మల్లాడి పవన్, నాగేశ్వర్ రావు , కీర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో వివిధ పార్టీలకు చెందిన పలువురు మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యాకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ నజీర్, మాజీ కౌన్సిలర్ లాయిఖ్‌అహ్మద్ పాల్గొన్నారు.



వలిగొండ : కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి

కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 4వ వార్డులో వార్డు అధ్యక్షుడు చెరుకు నరేశ్ ఆధ్వర్యంలో కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుక్క భిక్షపతి, కుక్క స్వామి, కుక్క కుమార్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: మండలంలోని పెంచికల్‌పహాడ్ బీఆర్‌ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు బోయినపల్లి అచ్చిరెడ్డి అధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద్, నర్సింగరావు, బసాని శ్రీనివాస్, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

తుర్కపల్లి: ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని దత్తాయపల్లి, తిర్మలపూర్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో విజయ ఫార్మా అధినేత గొప్పలింగారెడ్డి, బీరకాయల అనిల్‌కుమార్, బాల్‌రెడ్డి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, గట్టు శ్రీకాంత్, మోత్కుపల్లి రఘు, గుండె బోయిన కృష్ణమూర్తి, కోట భిక్షపతి, చంద్రహాస్, గాదే ప్రవీణ్, బాల్‌శెట్టి మణెమ్మ ఉన్నారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, శంకర్‌నాయక్, భాస్కర్‌నాయక్, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మాయ మాటలతో సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని రహీంఖాన్‌పేట, పోతిరెడ్డిపల్లి, పల్లెపహడ్, ఉప్పలపహడ్, టి. రేపాక, మోదుభావిగూడెం, కప్రాయపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పారుపల్లి గ్రామంలో ఆదివారం ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్య, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల మండలం తుర్కలషాపురం గ్రామానికి చెందిన డీఎల్‌డీఏ డైరెక్టర్ ఇమ్మడి దశరథగుప్తా, మాజీ మార్కెట్ డైరెక్టర్ వంగూరి మల్లయ్యతో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, లక్ష్మారెడ్డి, అనంతరెడ్డి, జన్నాయి కోడె నగేష్, ఎంపీటీసీ మర్యాల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్‌లు తాల్లపెల్లి స్వామి, ఎగ్గిరి యాదగిరి, నాయకులు నాగుల ఆనంద్ యాదవ్, జక్క మల్లారెడ్డి, రొండ్ల సునిల్‌రెడ్డి, నూనెముంతల బుచ్చిరాములు, శ్రీశైలం, భాస్కర్ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : గీత కార్మికుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : మండలంలోని మంతపురి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మెనిఫెస్టోలో మహిళలకు పెద్ద పీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చందు, రాములు, పేరపు స్వామి, సిద్ధులు, పల్లె బాలరాజు, సతీష్, రవి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఆలేరు గడ్డపై కాంగ్రెస్ గెలుపు ఖాయమని రామలింగంపల్లి ఎంపీటీసీ ఏర్వ హేమంత్ రెడ్డి అన్నారు. మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో ఆదివారం బీర్ల అయిలయ్య గెలుపు కోసం సర్పంచ్ కళతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిర్తి మల్లేష్, చిన్న రాంరెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల : ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల అయిలయ్యను గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని సుద్దాల, మాసాన్‌పల్లి, సీతారాంపురం గ్రామాలలో గడప గడపకు తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కేమిడి అనితారవికుమార్, ఉప సర్పంచ్ రవి, పీఏసీఎస్ డైరెక్టర్ అయిలయ్య, మల్లయ్య, మధు, జంపాల సోమన్న పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



వలిగొండ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రగతి పాఠశాలలో చదువుకున్న 2006– 07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయులు ధనుంజయ్య, సత్యనారాయణ, కిష్టయ్య, ఉదయ్, ఫయాజ్, ప్రవీణ్, జావీద్, నరేష్, నాగార్జున, అఖిల, శ్రావణి, స్వర్ణలత పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.